కాంగ్రెస్‌తోనే సంక్షేమం

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

- మతతత్వ బీజేపీని ఓడించాలి : సయ్యద్ ఖాజా పాష
- జబ్బార్‌గూడ, తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం

పహాడీషరీఫ్: దేశంలో విద్వేషాలు నింపుతున్న మతతత్వ బీజేపీని ఓడించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ ఖాజా పాష అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని 16వ వార్డులో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ హయాంలోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న నరేంద్ర మోడీ సర్కార్‌ను వెంటనే గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. షేక్ జాఫర్, పాష, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో..

బడంగ్‌పేట్: చేవేళ్ల పార్లమెంట్ బరిలో కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ శనివారం పీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 1వ డివిజన్‌లోని కృష్ణ ఎన్‌క్లేవ్, సాయినగర్ కాలనీ, సాయిబాలాజీ కాలనీ, సీతాహోమ్స్ తదితర కాలనీల్లో మేయర్ పారిజాత ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి కుమారుడు గడ్డం రాజ్ ఆర్యన్‌రెడ్డిలు గడపగడప ప్రచారం నిర్వహించారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి సుదర్శన్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ వరుణ్‌రెడ్డి, అమృత నాయుడు, గట్టు బాలకృష్ణ, రంజిత్, రోహిత్, కుమార్, విజయ్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.



సాయినగర్ కాలనీలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మేయర్ పారిజాతరెడ్డి

కందుకూరులో..

కందుకూరు: కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జబ్బార్‌గూడ, తిమ్మాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహుళత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వాలకు శాశ్వత భరోసా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయం సాధించేలా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, మంద సాయిలు, కె.మల్లారెడ్డి, చిట్టె సత్తయ్య, జాపాల క్రిష్ణయ్య, జి.సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ దీక్షకు సంఘీభావం

మహేశ్వరం: గాంధీ భవన్‌లో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దీక్ష కార్యక్రమానికి శనివారం మహేశ్వరం మండలం నుంచి కాంగ్రెస్ దళిత నేతలు సంఘీభావం తెలిపారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తుందన్నారు. బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ దళిత నేతలు పేర్కొన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఎ.చంద్రశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రీతంలు ఉన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు నందిగామ నర్సింహా, వత్తుల నారాయణ, శ్రీరాములు, జంగయ్య పాల్గొన్నారు.

ఆలయానికి కుర్చీలు విరాళం

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ 36 డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేశ్ ముదిరాజ్ ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి శనివారం 100 కుర్చీలు బహూకరించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, విజయ్‌కుమార్, ముకుందం, బాలరాజు, వీరారెడ్డి, శ్రవణ్‌లు పాల్గొన్నారు.



ఆలయానికి కుర్చీలు అందిస్తున్న కార్పొరేటర్ మల్లేశ్



గౌరవం లేకే కాంగ్రెస్‌ను వీడాను

ఆకుల అరవింద్‌కుమార్

హుడాకాంప్లెక్స్: కాంగ్రెస్ ఒక్క సామాజికవర్గంగా మారిందని, అక్కడ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఏ మాత్రం గౌరవం లేదని, అందుకే పార్టీని వీడి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు బీసీ హక్కుల నేత, కాంగ్రెస్ నాయకుడు ఆకుల అరవింద్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ విష ప్రచారాలను నమ్మొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు దర్పల్లి అశోక్, చిత్తలూరి వెంకటేశ్వర్లు, ఇంటూరి అంకిరెడ్డి, రిషీ, నరేశ్, మల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, జహంగీర్, అరవింద్, రాకేశ్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం...

సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2లో పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా అరవింద్ కుమార్ ఇంటింటి ప్రచారం చేశారు. బలహీన వర్గాల నాయకుడైన జ్ఞానేశ్వర్‌ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

‘అందెల’ జన్మదిన వేడుకలు

బడంగ్‌పేట్: మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, అందెల రాములు యాదవ్ జన్మదిన వేడుకలను అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా జరిపించారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ బీజేపీ కార్యాలయంలో 9వ డివిజన్ కార్పొరేటర్, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ అందెలను గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేనా, అమితా శ్రీశైలంచారి, దడిగ శంకర్, బి.అనిత ప్రభు, గౌర రమాదేవి శ్రీనివాస్, బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్, సీనియర్ నాయకుడు మంత్రి మహేశ్, నిమ్మల రవికాంత్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించండి



కందుకూరులో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని 21వ డివిజన్ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ పేర్కొన్నారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని 21వ డివిజన్ బీష్మనగర్‌లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ గెలిస్తేనే మోడీ హయాంలో దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, గుర్రం మల్లారెడ్డి, ముదిగొండ కిషన్, బంగారు సురేశ్, బి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: చేవెళ్లలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం ఖాయమని బీజేపీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని కొత్తగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క సత్యనారాయణరెడ్డి, హన్మంత్‌రెడ్డి, బాలేష్‌ముదిరాజ్, శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, ముచ్చర్ల రవీందర్, పసులకాడి చెన్నకృష్ణ, శ్రీపాల్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, ముద్దం ఎల్లారెడ్డి, తాళ్ల నరేందర్‌ముదిరాజ్, మెరుగు మహేందర్, మండల రవీందర్, ఇస్తారి పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

కల్వకోల్ ఎంపీటీసీ స్వప్న

మహేశ్వరం: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని కల్వకోల్ ఎంపీటీసీ తొంట స్వప్న పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పెండ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవేర్ సంస్థ ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీరోజు వాకింగ్, యోగ, ధ్యానం, వ్యాయమం చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. భవిష్యత్తులో అవేర్‌సంస్థ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అంతకు ముందు గ్రామంలో 112 మంది రోగులకు ఉచితంగా వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల మాజీ సర్పంచ్‌లు మంత్రి సంధ్య, అయిల్ల యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ గౌస్, అవేర్ సంస్థ డైరెక్టర్ వరుణ్, కార్యనిర్వాహక అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కందుకూరు: మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేరంగుల నర్సింహా, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు కుతాటి జంగయ్య, కుతాటి యాదయ్య, పోచయ్య, దశరథ, రాజు, శ్రీను, సాయికుమార్, లక్ష్మయ్య, పెద్ద యాదయ్య, రమేశ్, సుమంత్ కండువా కప్పి ఆహ్వానించారు.

పెద్దమ్మతండా నుంచి..

పెద్దమ్మతండా నుంచి బీఆర్ఎస్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.లచ్చానాయక్‌తో పాటు పలువురు కేఎల్ఆర్ సమక్షంలో చేరారు.



మీర్‌ఖాన్‌పేట నుంచి కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

ఇండియా కూటమికే మెజార్టీ స్థానాలు



మాట్లాడుతున్న మాధవరెడ్డి

పీసీసీ కార్యదర్శి బోధ మాధవరెడ్డి

మహేశ్వరం: దేశంలో ఇండియా కూటమికే మెజార్టీ స్థానాలు దక్కుతాయని పీసీసీ కార్యదర్శి బోధ మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ 400 ఎంపీ స్థానాలు గెలుస్తామని మేకపోతు గాంభీర్యం అవలంభిస్తోందన్నారు. గత పదేళ్ల పాలనలో పేదల కోసం చేసిందేమిలేదన్నారు. ప్రశ్నించే గొంతుకలను ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు బెదిరించి అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. కేంద్రంలో బీజేపీకి మళ్లీ అధికారం వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇండియా కూటమికే మెజార్టీ ఎంపీ సీట్లు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ 14 ఎంపీ స్థానాలు గెల్చుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీసీసీ సభ్యుడు జానకిరామ్, బంటు ధనంజయ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

‘కాసాని గెలుపే లక్ష్యం’

బడంగ్‌పేట్: చేవేళ్ల లోకసభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని 4వ డివిజన్‌లో కార్పొరేటర్ సంరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని 4వ డివిజన్‌లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే సబితారెడ్డి బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంరెడ్డి సంజీవరెడ్డి, సంపెల్లి మహేందర్‌రావు, రాజేశ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, అంజల్‌రావు, సందీప్, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, శ్రీశైలం పాల్గొన్నారు.

అల్మాస్‌గూడ ఓల్డ్ విలేజ్‌లో..

2, 3, 24 డివిజన్లో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అధానీ, అంబానీలకు దేశ సొత్తు దోచి పెడుతున్న బీజేపీని నమ్మొద్దన్నారు. బడుగుల బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వింగ్ నాయకులు కొంతం రోహిత్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ వెంకట్‌రెడ్డి





